

పట్టుబడిన నగదును దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి అప్పగిస్తున్న ఎఫ్‌ఎస్‌టీ-2 బీ టీం ఇన్‌చార్జి వెంకటేశ్వర్లు

## నగరంలో వాహనాల తనిఖీలు

### ఇందిరాపార్కు రోడ్డులో రూ. 9.30 లక్షలు పట్టివేత

కవాడిగూడ, మార్చి 18: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎఫ్‌ఎస్‌టీ–2 బీ ముషీరాబాద్ టీం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 9.30 లక్షల నగదు పట్టుబడింది. పోలీసుల కథనం ప్రకారం.. టీం ఇన్‌చార్జి ఎన్.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఇందిరాపార్కు రోడ్డులో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై వస్తున్న రాజేంద్రనగర్ నివాసి అస్లాముద్దీన్ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. అతడి వద్ద రూ. 9.30 లక్షల నగదు పట్టుబడినట్టు దోమలగూడ ఇన్‌స్పెక్టర్ దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డబ్బులకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపలేదని తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.






## తనిఖీలు ముమ్మరం.. నగదు, వస్తువులు సీజ్

### జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కావడంతో నగరంలో తనిఖీలు ముమ్మరం చేశారు. ఎన్నికల నిఘా బృందాలు సోమవారం నిర్వహించిన తనిఖీల్లో రూ. 1.05లక్షల నగదు, రూ.15.68 లక్షలు విలువజేసే వస్తువులను హైదరాబాద్ జిల్లా పరిధిలో సీజ్ చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ పేర్కొన్నారు. రెండు రోజుల వ్యవధిలో రూ. 17.15 విలువ చేసే వస్తువులను సీజ్ చేశామన్నారు. నగదు, ఇతర వస్తువులపై 8 ఫిర్యాదులు రాగా, వాటన్నింటిని పరిశీలించి పరిష్కరించినట్లుగా తెలిపారు. అదేవిధంగా.. ఏడుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, సోమవారం నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 54.67లీటర్ల మద్యాన్ని పట్టుకుని, ఆరుగురిపై కేసులు నమోదు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

## భవనం పైనుంచి పడి కూలీ మృతి

దుండిగల్, మార్చి18: నిర్మాణంలో ఉన్న ఓ బహుళ అంతస్తుల భవనం పైనుంచి పడి కార్మికుడు దుర్మరణం చెందాడు. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. కామారెడ్డి జిల్లాకు చెందిన గుర్రం సత్యనారాయణ(45) కుటుంబం కొంత కాలం కిందట ఉపాధి కోసం వచ్చి సూరారంలోని రాజీవ్‌గాంధీనగర్‌లో ఉంటున్నది. వీరంతా గాజులరామారం డివిజన్ పరిధిలోని మెట్‌కానిగూడలో నిర్మాణంలో ఉన్న మోడీ బిల్డర్స్‌లోని ఓ బహుళ అంతస్తుల భవనంలో కూలీ పనులు చేస్తున్నారు. సత్యనారాయణ మాత్రం మెటీరియల్ లిఫ్ట్ ఆపరేటింగ్ చేస్తుంటాడు. సోమవారం కూలీ పనులకు వెళ్లిన సత్యనారాయణ.. సాయంత్రం కన్‌స్ట్రక్షన్ మెటీరియల్‌ను తొమ్మిదో అంతస్తుకు లిఫ్ట్‌లో తీసుకెళ్తుండగా.. ప్రమాదవశాత్తు కాలు జారడంతో మూడో అంతస్తు నుంచి కింద పడటంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు పరిహారం కోసం ఆందోళన చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ తరుణ్ జోషి

# కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

### సమీక్షా సమావేశంలో రాచకొండ సీపీ తరుణ్‌జోషి

సిటీబ్యూరో, మార్చి 18 (నమస్తే తెలంగాణ): రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, శాంతియుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్‌జోషి తెలిపారు. సోమవారం కమిషనరేట్ పరిధిలోని డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, ఇతర అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీ పలు సూచనలు, హెచ్చరికలు జారీ చేశారు. అధికారులు, సిబ్బంది ఎన్నికల నియమావళి పరిధిలోనే పనిచేయాలని, ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ రాజకీయ పార్టీకి వత్తాసు పలకకుండా.. నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. కమిషనరేట్ పరిధిలో జిల్లా సరిహద్దులు, పార్లమెంట్ నియోజకవర్గ సరిహద్దులు, ఇతర అవసరమైన చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేసి, తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. అక్రమంగా తరలించే డబ్బు, మద్యం.. వంటి వాటిని అరికట్టేందుకు పోలీసులు పకడ్బందీ వ్యూహంతో పని చేయాలన్నారు. సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, అంతేకాకుండా.. అవసరమైన అన్ని మౌలిక వసతులను ముందుగానే పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత ఎన్నికల్లో సమస్యలు సృష్టించిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. రౌడీ షీట్స్, సస్పెక్టడ్ షీట్స్, హిస్టరీ షీట్స్ ఉన్నవారిని బైండోవర్ చేయాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియోలు, పోస్టులపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టి ఉన్నతాధికారులకు సమాచారం అందించడంతో పాటు అలాంటి పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజేశ్ చంద్ర, పద్మజ, సునీతా రెడ్డి, ప్రవీణ్‌కుమార్, ఇందిర, కరుణాకర్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



బంజారాహిల్స్‌లోని కేర్ దవాఖానలో చికిత్స తీసుకున్న రోగులతో కేర్ వైద్యులు

# బేరియాట్రిక్ సర్జరీతో ఉపశమనం

### 'కేర్ కనెక్ట్' పేరుతో ఆత్మీయ సమ్మేళనం

బంజారాహిల్స్, మార్చి 18 : ఊబకాయంతో బాధపడుతున్న రోగులకు బేరియాట్రిక్ సర్జరీ పరిష్కార మార్గం చూపుతుందని వైద్యులు తెలిపారు. బంజారాహిల్స్‌లోని కేర్ దవాఖానలో సోమవారం ఊబకాయంతో బాధపడుతూ బేరియాట్రిక్ చికిత్స పొందిన రోగులతో 'కేర్ కనెక్ట్' పేరుతో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆస్పత్రి సీవోవో క్రమాన్ హుస్సేన్ ప్రారంభించి మాట్లాడారు. ఊబకాయంతో బాధపడుతున్న రోగుల్లో మనోనిబ్బరం, శరీర ఆరోగ్యమే ముఖ్యంగా కేర్ కనెక్ట్‌ను నిర్వహించినట్లు తెలిపారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, మినిమల్ యాక్సెస్ అండ్ బేరియాట్రిక్ సర్జన్ డాక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ.. మన దేశంలో ఊబకాయం ప్రాబల్యం నాలుగింట ఒకవంతు ఉన్నదని, ఐదు శాతం మంది అనారోగ్య స్థూలకాయంతో బాధపడుతున్నారన్నారు. ఈ శాతం మహిళల్లో రెట్టింపు పెరిగిందన్నారు. ఒబెసిటీ అండ్ మెటాబాలిక్ సర్జరీ సొసైటీ ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం.. బేరియాట్రిక్ సర్జరీతో మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అజిత్ జైన్, క్లినికల్ డైటీషియన్ సుష్మ, బేరియాట్రిక్ సర్జరీ చేసుకున్న రోగులు దీప్తి నాగలక్ష్మి, షహీదా బేగం, రాజేంద్ర కైతాన్, ఆదుర్తి జాహ్నవి, హర్షారెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీ కేసులో..

### నిందితులను ఐదు రోజుల కస్టడీకి కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఏసీబీ

### నేటికి వాదనలు వాయిదా వేసిన కోర్టు

నాంపల్లి కోర్టులు, మార్చి 18 (నమస్తే తెలంగాణ): గొర్రెల పంపిణీ పథకం కేసులో పశు సంవర్ధక శాఖ అధికారి అంజిలప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ డా. పి. కృష్ణయ్యను గత గురువారం ఏసీబీ అరెస్టు చేసింది. మరింత సమాచారం రాబట్టేందుకు వీరిద్దరిని విచారించేందుకు ఐదు రోజుల కస్టడీకి అప్పగించాలని ఏసీబీ అధికారులు కోర్టును కోరారు. ఏసీబీ దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ నిందితుల తరపు న్యాయవాదులను కోర్టు ఆదేశించింది. దీంతో నిందితుల తరపు న్యాయవాదులు సోమవారం కోర్టులో కౌంటర్లు దాఖలు చేయగా.. కోర్టు విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. మంగళవారం ఏసీబీ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ), నిందితుల తరపు న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వినిపించనున్నారు.

## రైలు ఢీ కొని ఒకరి మృతి

మారేడ్‌పల్లి, మార్చి 18: రైలు పట్టాల మధ్య నుంచి నడుచుకుంటూ వెళ్తున్న ఓ వ్యక్తిని రైలు ఢీ కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదం సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. అల్వాల్ – బొల్లారం బజార్ రైల్వే స్టేషన్ల మధ్య సోమవారం ఉదయం గుర్తు తెలియని ఓ వ్యక్తి పట్టాల మధ్య నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా.. అతడిని రైలు ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వయసు దాదాపు 30– 35 ఏండ్లు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## శివ నవీన్ కుమార్ కోసం బెయిల్ పిటిషన్

నాంపల్లి కోర్టులు, మార్చి 18 (నమస్తే తెలంగాణ) : అక్రమాస్తుల కేసులో రిమాండ్ ఖైదీగా కొనసాగుతున్న హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివ బాలకృష్ణ సోదరుడు శివ నవీన్‌కుమార్ తరపు న్యాయవాదులు మూడోసారి కోర్టు ఎదుట బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీంతో సోమవారం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు నోటీసులు జారీ చేశారు. కౌంటర్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు కోర్టు ఆదేశించింది. అవినీతి నిరోదక చట్టం 1988 ప్రకారం సెక్షన్ 12 కింద వీరిద్దరిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.

## చిన్నారిపై.. బాలుడి అఘాయిత్యం

### సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో ఘటన

ఎల్బీనగర్ , మార్చి 18: మూడేళ్ల చిన్నారిపై 13 ఏళ్ల బాలుడు లైంగికదాడికి పాల్పడిన ఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. సరూర్‌నగర్ పరిధిలోని ఓ కాలనీలో రెండు కుటుంబాలు పక్క పక్కనే ఉంటున్నాయి. ఆదివారం సాయంత్రం ఓ కుటుంబానికి చెందిన మూడేళ్ల చిన్నారి డాబాపై ఆడుకుంటున్నది. అదే సమయంలో పక్కింటి బాలుడు (13) డాబాపైకి వచ్చి.. చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే స్పందించి బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఇరువురు మైనర్లు కావడంతో పోలీసులు వివరాలు బహిర్గతం చేయడం లేదు. పూర్తిస్థాయిలో దర్యప్తు అనంతరం వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## పోక్సో కేసులో.. 20 ఏండ్ల జైలు శిక్ష

అడ్డగుట్ట, మార్చి 18 : పోక్సో కేసులో ఓ యువకుడికి న్యాయస్థానం 20 ఏండ్ల జైలు శిక్ష విధించింది. తుకారాంగేట్ పోలీసుల కథనం ప్రకారం.. నేరేడ్‌మెట్‌లోని సప్తగిరి కాలనీకి చెందిన అభిలాష్ (25) సికింద్రాబాద్‌లోని రైల్వే ఆఫీసర్స్ కాలనీలో పిల్లలకు ట్యూషన్ చెప్పాడు. అతడి వద్ద ట్యూషన్‌కు వచ్చే ఆరేండ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు 2019లో తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో అభిలాష్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు పూర్తి చేసిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయస్థానం.. కేసు పూర్వాపరాలను పరిశీలించిన స్పెషల్ సెషన్స్ జడ్జి పి.పుష్పలత సోమవారం నిందితుడికి 20 ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

## శివారులో రోడ్డు ప్రమాదం..

### గాయని మంగ్లీకి స్వల్ప గాయాలు

శంషాబాద్ రూరల్, మార్చి 18: నగర శివారుల్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ప్రముఖ గాయని మంగ్లీ (సత్యవతి)కి స్వల్ప గాయాలయ్యాయి. మరో ఇద్దరు కూడా గాయపడ్డారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ప్రమాదం శంషాబాద్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం.. శనివారం నందిగామ మండలం.. చేగూర్‌లోని కన్హాశాంతిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంగ్లీ.. తిరిగి హైదరాబాద్‌కు వెళ్తుండగా.. తొండుపల్లి వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన డీసీఎం వాహనం.. మంగ్లీ ప్రయాణిస్తున్న కారును ఢీకొట్టింది. దీంతో మంగ్లీ ప్రయాణిస్తున్న కారు వెనుక భాగం దెబ్బతిన్నది. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి కూడా స్వల్పగాయాలయ్యాయి. ఈ ప్రమాదంపై మంగ్లీ కుటుంబఘసభ్యులు సోమవారం ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



బిస్వాల్ ప్రభాస్ (ఫైల్)

## కన్నుమూసి.. జీవితాన్నిచ్చి..

ఖైరతాబాద్, మార్చి 18: తాను మరణిస్తూ అవయవదానం ద్వారా జీవించాడు. రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లికి చెందిన బిస్వాల్ ప్రభాకర్, పింకీ దంపతుల కుమారుడు బిస్వాల్ ప్రభాస్ (19). ఈ నెల 14న ఆటో ఢీకొట్టగా తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని కాంటినెంటల్ దవాఖానకు తరలించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు ఈ నెల 17న బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు.. అవయవదానం విశిష్టతను వివరించగా, అందుకు వారు అంగీకరించారు. బిస్వాల్ ప్రభాస్ శరీరం నుంచి కాలేయం, రెండు మూత్రపిండాల సేకరించారు.

## జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నంబర్ కోసం వెతికితే..

### రిటైర్డు ఉద్యోగి బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు మాయం

వెంగళరావునగర్, మార్చి 18: జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన ఓ వ్యక్తి.. సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి డబ్బులు పోగొట్టుకున్నాడు. ఎస్ఆర్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జి.జానకీ రాములు కథనం ప్రకారం.. ఎస్ఆర్ నగర్‌లోని ఓ భవనం 5వ అంతస్తులో ఉంటున్న రిటైర్డ్ ఉద్యోగి వెంకట రంగనాథ్ చావా(69) ఇంటి వైపు పక్కనే ఉన్న ఓ హోటల్‌కు చెందిన పొగ రావడంతో ఇబ్బంది పడుతున్నాడు. సమస్యపై జీహెచ్ఎంసీకి ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్ కోసం గూగుల్‌లో వెతికారు. జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నంబర్‌గా భావించి.. ఓ ఫోన్ నంబర్‌కు కాల్ చేసి సమస్యను వివరించాడు. సమాచారం సేకరించిన అవతలి వ్యక్తి.. ఫిర్యాదు నమోదు చేసుకునేందుకు రూ. 2 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలని సూచించాడు. దీంతో బాధితుడు గూగుల్ పే నంబర్‌కు రూ.2 చెల్లించాడు. అనంతరం ఆగంతకుడు ఫోన్ డిస్‌కనెక్ట్ చేశాడు. ఆ వెంటనే రంగనాథ్ చావా ఖాతా నుంచి మూడు సార్లు రూ.25 వేలు, మరో రూ.25 వేలు, మరో సారి రూ.2200 విత్ డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు ఎస్ఆర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



నీలం సుమంత్ (ఫైల్)

## రైలెక్కే క్రమంలో.. విద్యార్థి మృతి

మారేడ్‌పల్లి, మార్చి 18: రైలెక్కే క్రమంలో ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందాడు. ఈ ఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లాకు చెందిన నీలం సుమంత్ (20) ఎల్బీనగర్‌లో ఉంటూ స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అయితే, ఆదివారం తన సొంత ఊరుకు వెళ్లేందుకు తన సోదరుడితో కలిసి సుమంత్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. జనరల్ టికెట్ తీసుకొని ప్లాట్ ఫారం నంబర్ 1లో వేచి ఉన్నాడు. 18.40 గంటల సమయంలో ప్లాట్ ఫారంపైకి గోదావరి ఎక్స్‌ప్రెస్ రైలు రావడంతో.. జనరల్ కోచ్ బోగీలో ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు సుమంత్ రైలు, ప్లాట్ ఫారం మధ్యలో పడటంతో స్పృహతప్పిపోయాడు. వెంటనే అతడి సోదరుడు ప్రయాణికుల సహాయంతో సుమంత్‌ను పైకి తీసుకొచ్చి ఆటోలో ఓ ప్రైవేటు ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వైద్యులు అతడిని పరీక్షించి, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PACKERS & MOVERS**

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

**PEST CONTROL**



★ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

**GOLD FINANCE**



★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

**TOURS & TRAVELS**



★ 29/03 - రామేశ్వరం, అరుణాచలం 22 యా||, 10 రో||; ★29/04 - భువనేశ్వర్, గిరిజాదేవి శక్తి పీఠం, బైద్యనాథ్, కలకత్తా, గంగాసాగర్, గౌహతి కామాఖ్య 12 రో||; ★03/05 - గోరఖ్‌పూర్, కాశీ, నేపాల్, ముక్తినాథ్ 13 రో|| మరియు బద్రి, కేదార్, అష్టవినాయకులు, కర్ణాటక, మీకు కావలసిన యాత్రలకు సంప్ర|| భాస్కరరావు, 9848486847. NT-319796

**MEANS OLD AGE HOME**



★ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

**EDUCATION**

★ Dear Science and Maths Teachers around Himayat Nagar "To Scale Greater Heights" in your Career Whats App your details on 6309824365. NT-319784

**LEASE**

★ G+3 (8000 Sft.) Commercial Building for Lease for Colleges and Coaching Centers (Existing College Running), Nagarjuna Nagar, Kamma Sangham Road, Ameerpet-73. Contact: 9866079219. NT-319780

**PLOT FOR SALE**



★ వరంగల్ హైవే కేవలం 6 లక్షలకే 121 చ||గ||లు & చిన్న కందుకూరు DTCP వెంచర్‌లో 8,999/– @ ఆలేరు మంతానపల్లి (V) & బోనగిరి HMDA 12,999/– Sq.yd. సంప్ర: 9652804848. NT-311969

**HMDA PLOTS**

★ వరంగల్ హైవే భువనగిరిలో HMDA & RERA Rs. 14,000/-, వంగపల్లిలో DTCP Resorts సౌకర్యంతో Rs. 11,000/-, జనగాంలో DTCP 6,000/-. స్పాట్ రిజిస్ట్రేషన్. 8464919899. NT-319744

**యాదాద్రి To భద్రాచలం హైవే**

★ వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ||కే|| 4,499/– నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా|| Gold ఫ్రీ. లి|| ఆఫర్: 7989909529. NT-320387

**లాంచింగ్ ఆఫర్**

★ బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/–, వరంగల్ హైవే: రూ. 5,500/– & ఫాంప్లాట్లు: రూ. 2,500/–. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

**FLAT FOR SALE**



★ Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★ Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★ Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★ Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

**WANTED**



★ శివబాలాజీ ట్రేడర్స్‌లో అనుభవంగల అకౌంట్స్ టాలీ తెలిసి ఉండాలి. ఫుల్ టైం (10.00 am to 5.30 pm) షిఫ్ట్ టైమ్ జనరల్, జెండర్: మహిళలకు ప్రాధాన్యత, జాబ్ ఖాళీలు: 01, ఇంటర్వ్యూ: 19th మార్చ్, 2024 10.00 am, బడంగ్‌పేట. Ph: 9848820555. NT-327966

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లీట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/– సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★ సెక్యూరిటీ గార్డ్స్ M/F ASO, కంప్యూటర్ ఆపరేటర్, హౌస్‌కీపింగ్, ఆఫీస్ బాయ్, ఎక్స్ సర్వీస్‌మెన్, సెక్యూరిటీ గార్డ్స్ మియాపూర్. రూమ్ ఫ్రీ. 15–30 వేలు, ఏజ్: 50 ఇయర్స్ లోపు. All ఏరియాస్. ఫోన్: 9030121804. NT-313895

★ Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

**FIELD SUPPORT ENGINEERS**

★ Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

**టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్**

★ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

**CHANGE OF NAME**

★ I, ADHARAPURAPU VENKATA SHESHARAGAVA MANIKYA LAKSHMI (DOB: 20-09-1962), W/o. Late A.Srinivasa Rao, House on Flat No. 203, MJ Metro View Apartment, Road No. 4, Sai Ram Nagar Colony, Mamatha Nagar, Nagole, Uppal (M), Medchal-Malkajgiri (D), T.S.-500 068. Intend to Change My Name as ADHARAPURAPU MANIKYA LAXMI, W/o. Late A.Srinivasa Rao. Shall hence forth with My Name is ADHARAPURAPU MANIKYA LAXMI. NT-SG

★ I, YERUVA RAYAPPA REDDY, S/o. Sri Yeruva Show Reddy, Residing at H.No. 2-95, Dharmaram, Addagudur Mandal, Mothkur, Nalgonda, Telangana-508 277. Changed My Name from YARAM RAYAPPA REDDY to YERUVA RAYAPPA REDDY. NT-328102

★ I, YERUVA JEEVAN REDDY, S/o. Sri Yeruva Rayappa Reddy, Residing at H.No. 5-8-115, Gordhan Puri Gardens, Yapral, J.J. Nagar, Kapra Mandal, Medchal-Malkajgiri District, Telangana State-500 087. Changed My Name from YARAM JEEVAN REDDY to YERUVA JEEVAN REDDY. NT-328102

★ I, YERUVA KUMARI REDDY, S/o. Sri Yeruva Rayappa Reddy, Residing at H.No. 2-95, Dharmaram, Addagudur Mandal, Mothkur, Nalgonda, Telangana-508 277. Changed My Name from YARAM KUMARI REDDY to YERUVA KUMARI REDDY. NT-328102

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ. 400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ. 75/-

పూర్తి వివరాలకు: నమస్తే తెలంగాణ ప్రధాన కార్యాలయం, 8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

| | | |
|---|---|---|
| చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126 | దిల్‌సుఖ్‌నగర్ : 9182777805 |
| మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204 |
| | L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205 |